

తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకండి

ప్రజాశక్తి - గాలివీడు

తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బిసి బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు మీపై ఎంతో ఆశతో నమ్మకంతో హాస్టల్లో చేర్పించారని చెప్పారు. చెడు అలవాట్లు చెడు ఆలోచనపై మనసు పెట్టక, విద్యపై దృష్టి సారించి అటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బిసి బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి ఓబులమ్మ, ట్యూటర్ లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది షబానా, లక్ష్మీదేవి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



విద్యార్థికి దుప్పటి పంపిణీ చేస్తున్న హెచ్ఎం నిర్మల

సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు



బహిరంగ సభ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ముఖ్యమంత్రి మదనపల్లి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలసిల రఘురాం, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, మదనపల్లె, పీలేరు, రాజంపేట, రాయచోటి ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, చింతల రామ చంద్రారెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి కలెక్టర్ గిరీష సమీక్ష నిర్వహించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఏర్పాటైన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన నాలుగో విడత పథకం ప్రారంభించేందుకు

సమీక్షలో మంత్రులు, కలెక్టర్

రానున్న సందర్భంలో చాలా పెద్ద వేదికను మదనపల్లిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులందరికీ, విద్యార్థుల తల్లులకు, ఇతరులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని అధికారులందరూ విజయవంతం చేయాలన్నారు. లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తొలిసారిగా జిల్లాకు వస్తున్నారన్నారు. జిల్లాకు వరాలు ప్రకటించవచ్చని, వాటి ద్వారా మన జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. హెలిప్యాడ్, రోడ్ షో, ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్న వేదిక వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక వాహనాలు, సేఫ్ రూమ్ సౌకర్యం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత తదితర అన్ని రకాల ఏర్పాట్లను ప్రొటోకాల్ ప్రకారం సక్రమంగా చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమానికి రోడ్‌షో, సభకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్డీవోలు మురళి, రంగస్వామి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడమే లక్ష్యం

జిల్లాలోని మత్స్యకారులకు అందుబాటులో ఉంటూ వారికి జీవన ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.సుస్మిత పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లాలో తమ శాఖ ఆధ్వర్యంలో మత్స్య శాఖ కార్మికులకు, కుటుంబాలకు జీవన ఉపాధి ఎలా పొందాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆమె వివరించారు.

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.సుస్మిత



ముఖా ముఖి..

జిల్లాలో సబ్ డివిజన్ కార్యాలయాలు ఏ ప్రాంతం ఎన్ని ఉన్నాయి?

జిల్లా వ్యాప్తంగా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కార్యాలయాలు బహుదా, పీలేరు, సహాయ మత్స్యశాఖ కార్యాలయం రాజంపేట, మత్స్యశాఖ అభివృద్ధి కార్యాలయంలో మదనపల్లిలో ఉన్నాయి. గాలివీడు, గుర్రంకొండ, నిమ్మనపల్లె, పెద్దమండెం, వాల్మీకిపురం, చిన్నమండెం, బి కొత్తకోట, కురబలకోట, మదనపల్లె, ములకలచెరువు, పెద్ద తిప్ప సముద్రం, రామసముద్రం, తంబళ్లపల్లె, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, కలకడ, కంభంవారిపల్లె, పీలేరు, సుండుపల్లె, సంబేపల్లి, చిట్వేలు, నందలూరు, ఓబులవారిపల్లె పుల్లంపేట పెనగలూరు, రైల్వే కోడూరు, రాజంపేట, వీరబల్లిలో సబ్ డివిజన్ కార్యాలయాలున్నాయి.

చెరువులు, లైసెన్స్ రిజర్వాయర్లు ఎన్ని ఉన్నాయి?

జిల్లా వ్యాప్తంగా 157 చెరువులు, 5 రిజర్వాయర్లు, 3 లైసెన్స్ రిజర్వాయర్లు ఉన్నాయి. చేపల చెరువులకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.

మత్స్యశాఖ వనరుల గురించి వివరించండి?

జిల్లాలో చేప పిల్లల ఉత్పాదన కోసం నిమ్మనపల్లిలో బహుదా, పీలేరు , రాజంపేటలో మత్స్య క్షేత్రాలున్నాయి. మత్స్యశాఖ ద్వారా రిజిస్ట్రేషన్ అయిన 18 సహకార సంఘాలలోని 817 మంది మత్స్య కళాకారులు, 18 మంది మహిళా మత్స్యశాఖకారులు కలిసి ఒక మహిళా మత్స్య కారుల సంఘం ఉన్నాయి. ఇవి కార్య కలాపాల నిర్వహణకు ముఖ్య వనరులుగా ఉన్నాయి.

ప్రధానమంత్రి మత్స్యశాఖ పథకాలు వివరాలు తెలపండి ?

ప్రధానమంత్రి మత్స్యశాఖకు సంబంధించి యువజన పథకం కింద 2021 - 22 సంవత్సరానికి సంబంధించి వంద ఎకరాల కంటే ఎక్కు నీటి విస్తర్ణం కల్గిన రిజర్వాయర్లలో చేపల పిల్లలు విడుదల చేస్తారు. పంజరంలో చేపల పెంపకం, ఐస్ బాక్స్‌తో కూడిన మోటార్ సైకిల్స్ సరఫరా చేస్తారు. చేపలు, రొయ్యల వినియోగం, బతికున్న చేపల అమ్మకానికి కేంద్రాల నిర్మాణం చేపడుతున్నాం.

మత్స్య శాఖ ద్వారా ఎటువంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు?

చెరువులలో చేపల పెంపకం, రవాణా ద్వారా డ్రైవర్లకు, కూలీలకు ఉపాధి లభిస్తుంది. వీటితో పాటు మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి వర్తించే పథకాలను అమలు చేస్తున్నాం. వారి అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అధికారి పేర్కొన్నారు.

'డిఇఒపై చర్యలు తీసుకోవాలి'



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

డిఇఒ రాఘవరెడ్డిపై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జిల్లా విభజన సందర్భంగా వచ్చిన డిఇఒ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తున్నట్లు హడావుడి చేశారని చెప్పారు. ఒపి డిఆర్ నాయకులు ఈశ్వరయ్య మాట్లా డుతూ విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అధికారి కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలకు లొంగిపోవడం దారుణమన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ కులం పేరుతో దూషించడం అంటే ఇలాంటి వారి పైన శాసనసభ్యులు వెంటనే స్పందించి తన అభిప్రాయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా వ్యవస్థకు, సమాజానికి చెడ్డపేరు తెచ్చేలా డిఇఒ తీరు ఉందని చెప్పారు. తక్షణమే శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి స్పందించి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ డిఇఒ విద్యార్థి సంఘాలకు, ఉపాధ్యాయులకు గొడవలు పెట్టే కార్యక్రమాన్ని మానుకోవాలన్నారు కొంతమంది సామాజిక వర్గ నాయకులను వెనకేసుకుని రావడం ఎంతవరకు న్యాయమన్నారు. సంబేపల్లిలో ఒక విద్యార్థి మరణిస్తే ఇంతవరకు చర్యలు లేదని చెప్పారు. దేవరపట్ల ప్రాంతంలో ఒక బాలిక విద్యార్థి గర్భిణి అయితే దాని కారకలైన వారి పైన చర్యలు తీసుకోకుండా ప్రధానోపాధ్యాయురాలను సస్పెండ్ చేయడం అంటే ఎంతవరకు న్యాయమన్నారు. డిఇఒ కార్యాలయం మందుబాబులకు అడ్డాగా మారిందని పేర్కొన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిఇఒను వెంటనే సస్పెండ్‌చేయాలన్నారు. టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ డిఇఒ కార్యాలయముగా మార్చారని చెప్పారు. సమావేశంలో ఆయా పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు ప్రకటించాలి : సిపిఎం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్ రాయచోటి, చుట్టుపక్కల మండలాలకు తాగు, సాగు నీరు గండికోట జలాశయ నుంచి ఇచ్చే క్రమంలో ఎత్తి పోతల పథకం పనులు పూర్తి కావాలన్నా, అన్నమయ్య, పింఛన్ల డ్యాం పెండింగ్ పనులు, నిర్వితుల ఇళ్ల నిర్మాణాలు, రోడ్ల మరమ్మతులు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, ఇసుక వంటి వాటికి నిధులు లేవని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. పీలేరు మదనపల్లి, చాగలమర్రి-రాయచోటి వయా వేంపల్లి నాలుగులేన్ల రోడ్ల నిర్మాణంతో పాటు నిర్వాసితులకు చెల్లింపులకు నిధులు కేటాయించాలన్నారు. పంచాయతీల్లో కొత్తగా నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలకు నిధులు ఇవ్వలేదని వాపోయారు. అంగన్వాడీ కేంద్రాలకు భూమి పూజ చేసి నిధులు లేని కారనంగా వదిలేశారని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో పీజీ సెంటర్, అన్ని శాఖలతో కూడిన కలెక్టరేట్ సముదాయ భవనాలకు, పార్కులు, పెండింగ్ లోని డ్రైయినేజీ పనులు పూర్తి కావడానికి తక్షణమే నిధులు మంజూరు చేసి అన్నమయ్య జిల్లాను ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో 70 శాతం భూ, ఇసుక మాఫియా చేస్తున్న అధికార పార్టీ నాయకుల ఆగడాలను ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు మాట్లాడుతూ పంచాయతీ, స్వచ్ఛ భారత కార్మికులకు 6-8నెలలు జీతాలు పెండింగ్‌లో ఉన్నా నిధుల్లేవని పనులకు రావద్దు అని అధికారులు ఆదేశాలిస్తుండడంతో గ్రామాల్లో అపరిశుభ్రత తాండవిస్తూ ప్రజలు రోగాలబారిన పడుతున్నారని చెప్పారు. వెంటనే నిధులు కేటాయించాలని డిమార్డ్ చేశారు. తక్షణం వెనుక బడిన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రకటన చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటయ్య, రమణ, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు



చెయ్యేరు నదిలో బోల్తా పడిన ఆటో

చెయ్యేరు నదిలో ఆటో బోల్తా

- 15 మంది విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని ఓబిలి-టంగుటూరు చెయ్యేరు మార్గంలో ఆదివారం ఉదయం 15 మంది విద్యార్థులతో వస్తున్న ఆటో నదిలో అదుపుతప్పి బోల్తా పడింది. అదే ప్రాంతంలోని స్థానికులు విషయాన్ని గమనించి నీటిలో పడిపోయిన విద్యార్థులను సురక్షితంగా కాపాడారు. టంగుటూరు సమీప గ్రామాలకు చెందిన విద్యార్థులు వివిధ ప్రాంతాలకు టూర్‌కి వెళ్లి తిరిగి రాజంపేటకు చేరుకున్నారు. ఓబిలి-టంగుటూరు బస్సు లేకపోవడంతో రాజంపేట నుండి టంగుటూరుకు ఆటో మాట్లాడుకుని వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడంతో వారి బంధువులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఆటో మాత్రం నీటిలో కొట్టుకుపోయింది.

సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-చిట్వేలి

సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక విద్యాశాఖ కార్యాలయ ఆవరణంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు సమావేశం సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కష్టజీవులు ఐక్యపరిచి దోపిడీ లేని సమాజం కోసం సిఐటియు పోరాడుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని, వాటికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులుగా కె.నాని, ప్రధాన కార్యదర్శిగా ఎదురూరి సుజాత, కోశాధికారిగా కొరముట్ల సుధాకర్, ఉపాధ్యక్షులుగా డి.నాగరత్న, నాగిరెడ్డి, బొమ్మి సుబ్బరాయుడు, నాగేశ్వరరావు, పి.శివకుమారి, ఎం.సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శులుగా చక్రపాణి, వెంకటేశ్వర్లు, కోలారమణ, శంకర్‌రెడ్డి, డి.దేవి, ఎం.చిన్న, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ల మని, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, అంగనవాడీ, ఆటో, ఆశ, గ్రామ సేవకులు, పంచాయతీ వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్యుత్తు సంఘాల నుంచి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారు : టిడిపి

ప్రజాశక్తి - రాయచోటి

వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వైసిపిని స్థాపించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన పార్టీ ద్వారా జగన్ మోహన్ రెడ్డి ఇన్నేళ్లలో ప్రజలకు ఏం సందేశమిచ్చారో తెలియడం లేదని, కేవలం బూతుల తిట్టించడం తప్ప అని పేర్కొన్నారు. ఆ పార్టీకి, నాయకులకు సభ్యత సంస్కారం లేదని వాపోయారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని, 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవమున్నమనిషిని, ఆయన కుమారుడు లోకేశ్‌ను, కుటుంబ సభ్యుల్ని ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి సోదరుడు ఇష్టానుసారం దూషించినా చర్యలు తీసుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. అలా మాట్లాడిన వ్యక్తిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా, జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే సోదరుడిపై డిజిపి తక్షణమే సుమోటోగా కేసును నమోదుచేసి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకట సుబ్బారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదర్‌వల్లి, నర్సింహారెడ్డి, సంబేపల్లి మండల అధ్యక్షులు రెడ్డయ్య యాదవ్, రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి హరి, అమర్నాథ్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఖాదర్‌బాషా

విద్యార్థులకు కరాటేలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దేశ రక్షణ కోసం పని చేసే ఎన్‌సిసి క్యాండెట్స్‌కు కరాటేలో ఉచిత శిక్షణ ఇస్తామని యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ తెలియజేశారు. 74వ ఎన్‌సిసి దినోత్సవ సందర్భంగా హోప్ మున్సిపల్ హైస్కూల్ (కోటబడి)లో 35 బెటాలియన్ జి.చంద్రశేఖర్ ఎన్‌ఒ అధ్వర్యంలో ఎన్‌సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హోప్ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.విజయలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి కాడేట్స్ నిర్వహించిన కవాతు ప్రదర్శన ఆకట్టుకున్నది. ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్‌సిసి వలన క్రమశిక్షణ, శారీరక, మానసిక ధృఢత్వంతో పాటు ఏదైనా సాధించవచ్చు అనే దృఢసంకల్పం, దేశభక్తి విలువలను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సురేష్ మాట్లాడుతూ 1948లో ఆవిర్భవించిన ఎన్‌సిసి దేశమంతటా సేవలందిస్తూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, జాతీయ భావం, ఏకత్వ భావాలను పెంపొందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. ఎన్‌సిసి వలన కలిగే ప్రయోజనాలును తెలియజేశారు. విద్యార్థులకు కరాటేలో ఉచిత శిక్షణ కల్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఏ.మోహన్. జి.నీలకంఠరెడ్డి, పి.సరళకుమారి వెరోనికమ్మ పాల్గొన్నారు.



ఎన్‌సిసి విద్యార్థులతో ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్



ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-నందలూరు

జ్యోతి భాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి ఖోఖో పోటీ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. జిల్లా నుండి 25 పాఠశాలల్లోని సుమారు 200 మంది పైగా క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో బాలికల నుండి 20 మంది, బాలుర నుండి 20 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల నుండి బాలికలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం కడపకు చెందిన క్రీడాకారిణిలను ఎంపిపి ప్రోత్సహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మౌనిక, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, నడివీధి సుధాకర్, కాకి చంద్ర, నాని, నాగ సుబ్బయ్య, ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్, జిల్లా కోకో అసోసియేషన్ సెక్రటరీ నరేంద్ర, ఖోఖో అసోసియేషన్ ట్రెజరర్ కృష్ణయ్య, పాఠశాల సిబ్బంది పద్మ, అపర్ణ బ్రమరాంబిక, పిఇటి సునీత, ప్రశాంత్, మురళి పాల్గొన్నారు.

8 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

ప్రజాశక్తి - రాయచోటి

చెన్నముక్కపల్లెలో లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో కంటి వైద్య శిబిరంలో 8 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. జిల్లాలోని రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వే కోడూరు, కె.వి.పల్లె, యర్రా వారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ,పెద్దమండెం, కదిరి, చక్రాయపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 35 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన 8 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి. స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు, సురేష్ బాబు, భార్గవి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జిల్లాలో ఎల్ఐపి ప్రారంభం

రాయచోటి :విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపి)ను సోమవారం కలెక్టర్ గిరీష లాంఛనంగా జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వై రాఘవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాపేట లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతారని తెలిపారు. 6 నుండి 8 తరగతుల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల పెంపుదలకు ఉద్దేశించిన కార్యక్రమంలో కనీస భాషా సామర్థ్యాలు విద్యార్థుల్లో పెంచేందుకు ఉపాధ్యాయులు దృష్టి సారిస్తారన్నారు.

అన్నదాతలకు అండగా 'వైఎస్ఆర్ సున్నావడ్డీ'

నేడు సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో రబీ 2020-21తో పాటు ఖరీఫ్ 2021 సీజన్‌లో 45,336 మంది రైతుల ఖాతాల్లో రూ.11.42 కోట్ల వడ్డీలేని రుణాన్ని, ఇన్‌పుట్ సబ్సిడీని సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జమ చేయనున్నరు. జిల్లాలో ఇన్పుట్ సబ్సిడీ కింద వ్యవసాయ, ఉద్యానవన 1330 మంది రైతులకు రూ.89.48 లక్షలను జమ చేస్తారు. వ్యవసాయ అవసరాల కోసం రూ.లక్షలోపు పంట రుణాన్ని తీసుకుని సకాలంలో వాయిదాలు (కిస్తీలు) చెల్లించిన రైతులకు వారు కట్టిన వడ్డీ (4 శాతం) మొత్తాన్ని 'వడ్డీ లేనిరుణ పథకం' కింద గతంలో బ్యాంకులకు జమ చేసేవారు. రుణాలు సకాలంలో చెల్లించినప్పటికీ ఎప్పుడో రెండు మూడేళ్లకు ప్రభుత్వం జమ చేసే ఈ మొత్తాన్ని అప్పులిచ్చే సమయంలో బ్యాంకర్లు సర్దుబాటు చేసుకునే వారు. 2019 నుంచి రూ.లక్షలోపు పంట రుణాలపై రైతులు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేయాలన్న సంకల్పంతో 'వైఎస్సార్ సున్నా వడ్డీ' పథకాన్ని వైసిపి ప్రారంభించింది. ఈ విధంగా ఖరీఫ్, రబీకి చెందిన రుణాలను సకాలంలో చెల్లిస్తే మార్చిలో సున్నా వడ్డీ రాయితీ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. వర్షాభావ పరిస్థితులకు తోడు ఇతర సమస్యల కారనంగా అప్పుల ఊబిలో చిక్కుకోకుండా రైతులకు వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పిన హామీ మేరకు పంట రుణాల పథకాన్ని ముఖ్యమంత్రి కొనసాగిస్తున్నారు. పాత రుణాలను గడువులోగా తిరిగి చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీనందిస్తోంది. ఇ-క్రాప్‌లో నమోదైన పంట వివరాల ఆధారంగా, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వడ్డీ రాయితీ లబ్ధిని వాస్తవ సాగుదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. జిల్లాలో 2020-21 రబీలో 4811 మంది రైతులకు రూ.0.93 కోట్లు, 2021 ఖరీఫ్ సీజన్ లో 23678 మందికి రూ.6.08 కోట్లు, 16847 మంది రైతులకు రూ.4.41 కోట్లు మొత్తం 45336 మందికి రూ.11.42 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది.

చాలా సంతోషంగా ఉంది

తరతరాల నుంచి మా కుటుంబం వ్యవసాయం మీదే ఆధారపడి ఉంది. నేను మా పొలంలో వరి పంట సాగు చేశాను. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఏప్రిల్ 2021 లో పంట రుణం రూ. 70 వేల తీసుకున్నాను. ఏప్రిల్ 2022లో పంటరుణం రెన్యువల్ చేశాను. సున్నా వడ్డీ పంట రుణం కింద రూ.2792 నా ఖాతాలో రేపు జమ చేయనున్నారు. చాలా సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు.

-మూడే అమ్రూ నాయక్ రైతు, టి.సుండుపల్లి.

వ్యవసాయరంగానికి పెద్దపీట

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేశారు. పంటల పెట్టుబడి రుణాలకు వడ్డీభారం తగ్గించేందుకు ప్రభుత్వం రూ.కోట్ల నిధులను వెచ్చిస్తుంది. రబీలో 2020-21తో పాటు ఖరీఫ్‌లో 2021 సీజన్లలో లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి అర్హత పొందిన రైతులకు ఈ నెల 28న వడ్డీ రాయితీ ఇన్‌పుట్ సబిడీని జమ చేయనున్నారు.

- గిరీష, కలెక్టర్, అన్నమయ్య.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే చింతల



పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ఘనంగా ఎన్‌సిసి దినోత్సవం

ప్రజాశక్తి -చిట్వేలి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్‌సిసి 74వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్‌సిసితో క్రమశిక్షణ ఐకమత్యం అలవాడతాయన్నారు. తదుపరి ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్‌సిసి దేశ సేవకి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వార్థం లేని సేవను చిన్ననాటి నుండి అలవర్చుకొని, యువత దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్‌సిసి విద్యార్థులు పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. ఎన్‌సిసి దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు దుర్గరాజు, చిన్నబాబు, కిరణ్ కుమార్‌రాజు, సీనియర్, జూనియర్ ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

తోపుదుర్తిని వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జాకీ పరిశ్రమ ఏర్పాటుకు యాజమాన్యం దగ్గర తోపుదుర్తి పర్సంటేజీ అడిగినందుకు పరిశ్రమ రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిందని దీనిని ప్రశ్నించినందుకే అవాకులు, చవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. నారా లోకేష్ వారి లక్ష్యమని మాట్లాడడం దుర్మార్గమన్నారు. డిజిపి వెంటనే లోకేష్ బాబుకు భద్రత కల్పించి తోపుదుర్తి వెనుక ఎవరున్నారో విచారణ జరిపించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

చిన్నమండెం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుపై అసభ్య పదజాలంతో దూషించిన తోపుదుర్తి చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని మండల తెలుగు యువత అధ్యక్షులు తౌహిద్ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాకీ పరిశ్రమ అవినీతిపై ప్రశ్నించిన నారా లోకేష్‌ను అంతం చేస్తామని చెప్పడం ఒక అనాగరిక ఆలోచన అని అన్నారు. సమావేశంలో పలువురు మండల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి- కలకడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 30వ తేదీన మదనపల్లిలో విద్యా దీవెన కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్, కలిగిరి మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ రవి కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం ఎంపిడిఒ కార్యాలయంలో వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలు భాగంగా విద్యా దీవెన విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రెడ్డి, షావత్ అలీ, వైస్ ఎంపిపి ఈశ్వర్ నాయుడు, ఎంపిటిసి కృష్ణారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న కృష్ణ అభిమానులు

కృష్ణ అభిమానుల అన్నదానం

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు పట్టణానికి చెందిన సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు ఆయన పేరున అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఈ కార్యక్రమానికి కృష్ణ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎవర్ గ్రీన్ హీరో కృష్ణపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఆయన గత స్మృతులను అభిమానులు గుర్తుకు చేసుకున్నారు. నటశేఖర కృష్ణ మృతి తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటని, తెలుగు సినీ పరిశ్రమ ఎదగడానికి ఆయన తన వంతు ప్రయత్నాలు ఎన్నో చేశారన్నారు. ఎప్పుడూ షుటింగులు, ప్రొడ్యూసర్లు, వారి సాధక, బాధకాలు తప్ప ఇతర ఆలోచనలు లేని వ్యక్తి సూపర్ స్టారే నన్నారు. తెలుగు తెరకు సరికొత్త సాంకేతికను పరిచయం చేసిన ఘనత, తొమ్మిదేళ్లలో నూరు సినిమాల్లో నటించి ఎవర్గ్రీన్ రికార్డు సృష్టించిన హీరో కూడా ఆయన ఒక్కడే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాము ఆర్ట్స్ నిర్వాహకులు రాము, పేపర్ పసుపులేటి రమణ, కనకరాజ, కిరణ్ కుమార్, ఫకీర్ సాహెబ్, విశ్వనాథ్, శివ, సుమన్, ఎల్ఐసి దాము, శ్రీరాములు, రవి, టీచర్ రామ్మూర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.

పేద విద్యార్థులకు అందని విద్యా దీవెన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యా దీవెన పథకం పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోట్లు ఖర్చు పెట్టి బటన్ నొక్కడానికి మదనపల్లెకు రావడం జరుగుతున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు జయరాం నాయుడు అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి ప్రారంభించాల్సిన జగనన్న విద్యా దీవెన పథకాన్ని కొట్లాది రూపాయలు వెచ్చించి మదనపల్లిలో ప్రారంభించుటకు రావడం ఎందుకని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ పాలనలో 11 లక్షల పైచిలుకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఉచిత విద్యను అందిస్తుండగా, ప్రస్తుతం వెసిపి పాలనలో 8 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే జగనన్న విద్యా జీవన దీవెన అర్హులుగా ప్రకటించి విద్యను అందిస్తున్నారని, మిగిలిన విద్యార్థులకు విద్యను దూరం చేసిన పాపం జగన్మోహన్ రెడ్డికే తక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌర్జన్యాలు కూల్చివేతలతో పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అట్టకెక్కించి రాష్ట్ర ప్రగతిని 30 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నెల్లూరులో పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని కారుతో ఢీ కొట్టి భయభ్రాంతులకు గురి చేసి శాంతి భద్రతలకు విగాథం కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి రమణ, ఉమేష్, గోపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జయరాం నాయుడు



జగనన్న క్రీడా సంబరాల లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతల

ప్రజాశక్తి-వాల్మీకిపురం

క్రీడలతోనే మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో జగనన్న క్రీడా సంబరాల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా వాల్మీకిపురంలో అన్నమయ్య జిల్లా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేత అభినందనలు పొందాలన్నారు. అనంతరం కోచ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి 30 వరకు వాల్మీకిపురం జివిఎస్‌సిఎస్ క్రికెట్ క్రీడామైదానంలో జిల్లా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని రాజంపేట, రాయచోటి, తంబళ్లపల్లి, రైల్వేకోడూరు, పీలేరు నియోజకవర్గాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని, ఇక్కడ గెలుపొందిన క్రీడా జట్టు డిసెంబరు 7, 8, 9వ తేదిల్లో కర్నూల్‌లో జరిగే జోనల్ లెవల్ క్రికెట్ పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాప్ చీఫ్ కోచ్ షఫి, పిడిలు రెడ్డి కిరణ్, మౌళి, రమేష్, గోపి, రెడ్డివరప్రసాద్, రియాజ్, సీనియర్ క్రీడాకారులు శ్రీధర్, షాహెద్, భరత్ పాల్గొన్నారు.

ముస్లిం జెఎసి సేవలు హర్షణీయం

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

ముస్లిం జెఎసి సేవలు హర్షణీయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఆదివారం కలికిరి పట్టణంలో బీడీకాలనీ వద్ద ముస్లిం జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు హనీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా వందల సంఖ్యలో చనిపోయిన మృతదేహాలకు ఖననం చేయడం, అన్నదాన కార్యక్రమాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందారని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని మీకు ఎల్లప్పుడూ పార్టీ నుండి, నా నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ముస్లిం జెఎసి యువతను అభినందించారు. అనంతరం ఆయనకు హనీఫ్ ఆధ్వర్యంలో జెఎసి సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కలికిరి పంచాయతీ సర్పంచ్ ప్రతాప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను ముస్లిం జెఎసి మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, పలువురికి ప్రాణదానం కల్పించేందుకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. వీరి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ



ముస్లిం మైనారిటీ జెఎసి సభ్యులతో టిడిపి జాతీయ నేత కిషోర్ కుమార్‌రెడ్డి

రక్తదాన శిబిరంలో పలువురు టిడిపి నాయకులు రక్తదానం ఇచ్చి తన సేవాభావాన్ని వెల్లబుచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో నియోజకవర్గ నుండి 70 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం జెఎసి సభ్యుడు హనీ మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో వందల మంది పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ జెఎసి కలికిరి సభ్యులు ఎంఐ హనీఫ్, దిలీప్ భాష, ఎకె వల్లి, జావిద్, పెయింటర్ వల్లి, ఇర్ఫాన్, యాసిన్, ఫయాజ్, రాము, మొహమ్మద్, చమన్నా, సాదిక్, సుబహాన్, జాకీర్, ఆరిఫ్, జహీద్, సుల్తాన్, అఫ్రీద్, సిరాజ్, ఇమ్రాన్ తదితర యువత, ప్రజలు పాల్గొన్నారు.

అప్పినపల్లి భాస్కరాచారికి డాక్టరేట్



అప్పినపల్లి భాస్కరాచారి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మానవ సేవయే మాధవ సేవ అనే సూక్తిని స్ఫూర్తిగా తీసుకోని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అప్పినపల్లి భాస్కరాచారి. ఉన్నత విద్యలు అభ్యసించిన, ఉద్యోగాలలో రాణించడం ఇష్టపడక, స్వయం ఉపాధిని ఎంచుకొని సమాజ సేవకు పునరంకితం కావాలనే ఆలోచనను ఆచరణలో పెట్టారు. సుదీర్ఘ కాలంగా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తు, మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా, స్వర్ణ కార సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అప్పినపల్లి భాస్కరాచారి కొనసాగుతున్నారు. ఇందులో భాగంగా అప్పిన పల్లి భాస్కరాచారి నిర్వర్తిస్తున్న సామాజిక కార్యక్రమాలు, ఉచిత కంటి ఆపరేషన్లు, కరోనా సమయంలో బాధితులకు కరోనా కిట్ల పంపకం, పేదలకు నిత్య అన్నదానం, నిత్యావసర సరకులు పంచడంతో పాటు పిల్లలు విద్యను అభ్యసించే విధంగా, యువత క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. చేతి వృత్తులు మనుగడ కొనసాగేలా అందిస్తున్న సామాజిక సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ, చెన్నై యాజమాన్యం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి సన్మానించింది.



వాహనదారులకు జరిమానా విధిస్తున్న సిఐ బి.ఎన్.సురేష్

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మైనర్లు వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాల్మీకిపురం సిఐ బి.ఎన్ సురేష్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించి, రికార్డులు, హెల్మెట్ లేనివారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లు ద్విచక్రవాహనాలపై ఇద్దరు, ముగ్గురు వెళుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు వారి తల్లి దండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని సూచించారు. వాహనాలను నడుపుతూ ఏదైనా ప్రమాదాలు జరిగితే మైనర్లతో పాటు వాహన యజమాని, తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయన్నారు. మోటర్ సైకిల్, తదితర వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలన్నారు. చిన్న వయసులోనే వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మోటర్ సైకిల్‌పై వెళ్లే వారు హెల్మెట్‌ను కచ్చితంగా వాడాలని, వాహనాలకు రిజిస్ట్రేషన్లు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. కొంత మంది సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ.. ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పరిమితికి మించిన వేగంగా వాహనాన్ని నడపకూడదని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగ కుండా వాహనదారులు సహకరించాలన్నారు. ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకూడదన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, లైసెన్సులు, రికార్డులు లేకపోయినా వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ బిందుమాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - రాయచోటి

ఈనెల 19న సానిపాయ వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ మహేంద్ర కుటుంబానికి వాల్మీకి సంఘం నాయకులు ఆదివారం రూ. 20వేల ఆర్థిక సాయం చేశారు. బరకతుల్లా కాలనీలో నివాసముంటున్న డ్రైవర్‌కు నిత్యావసర సరుకులతోపాటు నగదు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వాల్మీకి సంఘ అధ్యక్షులు బుజ్జి బాబు మాట్లాడుతూ గాయపడిన డ్రైవర్ కుటుంబాన్ని తాము సంఘం అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. గాయపడిన డ్రైవర్‌కు నలుగురు పిలులున్నారని, దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు ఎం రామాంజనేయులు, ఎం రమేష్, ఎం నాగసుబ్బయ్య, రామయ్య, రెడ్డిఆంజనేయులు, సంబేపల్లి చంద్రశేఖర్, జగదీష్, హరినాథ్, నా గేంద్ర, శేషాద్రి, మోహన, సూరి, వి మోహన, నాగేష్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

అయ్యప్ప భక్తులకు మైనార్టీల అన్నదానం

ప్రజాశక్తి - చిన్నమండెం

కులం, మతం పక్కన పెట్టిన ముస్లిమ్ మైనార్టీ నాయకులు అయ్యప్పస్వామి భక్తులకు ఆదివారం అన్నదానం చేశారు. ముస్లిమ్ మైనార్టీ నాయకులు మాపీర్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం చేయడంతో పలువురు ఆయన్ను అభినందించారు.

అభివృద్ధికి రూ.3 వేల కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి రూ.3 వేల కోట్లు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయబోతున్న నరసాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.3300 కోట్లు అక్కడ జరిగిన బహిరంగ సభల్లో ప్రకటించిన ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి, అదే తరహాలోనే దేశానికి జాతీయగీతాన్ని అందించిన మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధికి కనీసం రూ.3 వేల కోట్లను, ప్రకటించాలని విడుదలై చిరుతైగల్ కట్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మదన పల్లెకు విచ్చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రికి బహిరంగ విజ్ఞప్తి చేస్తూ నేడు అయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. చాలా మంది నేతలు ముఖ్య మంత్రి హోదాలో మదనపల్లెను సందర్శించలేదని, జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి విచ్చేస్తుండడాన్ని తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత : టిడిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన రెడ్డివారిపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కటి రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతూ ప్రజలను భయభ్రాంతులకు చేస్తూ ఇష్టానుసారం పరిపాలిస్తున్నారని విమర్శించారు. ప్రతి గ్రామంలోనూ పర్యటించి ఈ ప్రభుత్వంపై ఇదేమి కర్మ అనే కార్యక్రమం ప్రతి కార్యకర్త జయంప్రదం చేయాలని కోరారు. గ్రామ వార్డు నుంచి రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ దందాలు అక్రమాలు చేస్తున్నారన్నారు. ప్రజలు మూడున్నరేళ్ల పాటు దుర్మార్గ పరిపాలనను ఎప్పుడు అంతం చేయాలని ప్రజలు చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెంద్రాయుడు, వాసుదేవుడు, రవిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బ్రూస్‌లీ జయంతి

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో బ్రూస్‌లీ 82వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక కొత్తపల్లి రోడ్డులోని కరాటే కేంద్రంలో కరాటే మాస్టర్ గుండ్లూరు దామోదర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. బ్రూస్ లీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ బ్రూస్‌లీ 1940 నవంబర్ 27న అమెరికాలో జన్మించి, హాంకాంగ్ లో పెరిగిన కరాటే యోధుడు, నటుడని అన్నారు. 20 వ శతాబ్దంలోనే ఆయన్ను ప్రఖ్యాతి గాంచిన యుద్ధ విద్యా ప్రవీణుడిగా, సాంస్కృతిక చిహ్నంగా భావిస్తారన్నారు. కుమారుడు బ్రాండన్ లీ, కుమార్తె షానన్ లీ కూడా నటులేనని, తమ్ముడు రాబర్ట్ 1960వ దశకంలో హాంకాంగ్ ను ఒక ఊపు ఊపిన థండర్ బర్డ్స్ అనే సంగీత బృందంలో సభ్యుడని, బ్రూస్‌లీ తన సినిమాల్లో చైనా సంప్రదాయాలను, జాతీయ గౌరవాన్ని ఎక్కువగా చూపించడం చేత చైనీయులు అమితంగా అభిమానించేవారన్నారు. చైనీయుల సాంప్రదాయ క్రీడయైన కుంగ్ ఫూను లీ తన సినిమాల్లో ఎక్కువగా ప్రదర్శించేవాడన్నారు. 1964లో జరిగిన లాంగ్ బీచ్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో మొట్టమొదటిసారి అతను ఈ పంచ్‌ని ప్రయోగించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. అనంతరం బ్లాక్ బెల్ట్ పొందిన కరాటే విద్యార్థుల చేత పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు



బోరుకు మోటారు బిగించడంతో వస్తున్న నీరు

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని కోటకొండ గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు కోటకొండ సర్పంచ్ తాళ్ల అరుణ తెలిపారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సహాయ సహకారంతో సింగల్ ఫేస్ మోటర్, ఆర్వో ప్లాంట్ మంచినీటి శుద్ధ మిషన్లు బిగించి ఉచితంగా మంచినీటి సౌకర్యాన్ని ప్రజలు అందిస్తున్నట్లు తెలిపారు. కోటకొండ గ్రామానికి సరిపడా మంచినీటిని ప్రజలకు ఉచితంగా అందిస్తామన్నారు. కోటకొండ పంచాయతీలోని పల్లె పల్లెకు తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు, ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గారికి అలాగే ఎంపీ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాళ్ల చంద్రశేఖర్, ఎంపిటిసి రెడ్డివారి కవిత, పద్మ నాభ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు రాశూరి మల్లికార్జున, మార్కెట్ డైరెక్టర్ కొక్కంటి భాస్కర, వాటర్ షెడ్డు చైర్మన్ సామనూరి మల్లికార్జున, ఉత్తన్న, పూజారి శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి గాయత్రి, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేస్తున్న మహేష్


ఫుట్‌బాల్ క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ టీమ్‌కి జనసేన నాయకులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ జెర్సీలు బహూకరించారు. డిసెంబర్ 5 నుంచి విశాఖ వేదికగా ఫుట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నుంచి ఎన్నికైన క్రీడాకారులకు జనసేన పార్టీ నాయకులు మహేష్ క్రీడాకారులు ఉపయోగించే జెర్సీలను ఆదివారం బిటి కాలేజ్ క్రీడా మైదానంలో ఆటగాళ్లకు అందజేశారు. మహేష్ మాట్లాడుతూ మదనపల్లి నుంచి క్రీడలైతే క్రికెట్ ఫుట్‌బాల్‌లో భారతదేశానికి ప్రాతనిధ్యం వహించాలని ప్రతి ఒక్క క్రీడాకారుడు కృషి చేయాలని, అందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. మైఫోర్స్ ఆధ్వర్యంలో ఎన్నో క్రికెట్ టోర్నమెంట్లు ఫుట్బాల్ టోర్న మెంట్లు నిర్వహించిన, ప్రోత్సహించిన అది జాతీయ జట్టుకి మదనపల్లి క్రీడా కారులు ప్రాతినిధ్యం వహించాలని తెలిపారు. క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మైఫోర్ సంస్థ ద్వారా తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ గిరిరావు, చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ టీం సభ్యులు మహేంద్ర గౌడ్, ఆటగాళ్ల పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-బి.కొత్తకోట



రోగి రిపోర్టులను పరిశీలిస్తున్న డాక్టర్ సందీప్

మదనపల్లి అమ్మ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం చైతన్య చిల్డ్రన్స్ అకాడమీలో నిర్వహించిన ఉచిత పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించినట్లు డాక్టర్ ఎంసి. సందీప్, డాక్టర్ ఇ.అంకితరెడ్డి, డాక్టర్ ఇ.జాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు రకాల జబ్బులకు (షుగరు, బిపి, గుండె సంబంధిత) ఉచితంగా పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో సుమారు 550 మందికి వివిధ రకాల రక్తపరీక్షలు నిర్వహించామని వైద్య శిబిరం పర్యవేక్షకులు కంచి లోకేష్‌రెడ్డి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తరచూ రక్త పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా వ్యాధుల నుండి రక్షణ పొందాలని సూచించారు. అమ్మ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అత్యాధునిక సాంకేతిక పరికరాలతో, అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం చేయబడునని వైద్యులు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి రాయితీలు ఉంటాయన్నారు. ఇక ఉచిత పరీక్ష శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

కంటి ఆపరేషన్‌కు 60 మంది ఎంపిక




కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - రామసముద్రం

మండలంలోని చెంబకూరు శ్రీవాసవి భవనంలో ఆదివారం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ భాస్కరాచారి సౌజన్యంతో హుల్లూరి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం హుల్లూరి విజయ్ కుమార్, అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి సమస్యలు, సాధారణ జబ్బులకు దాదాపు 200 మందికి ఉచితంగా చికిత్సలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. కంటి చూపు సమస్యలు ఉన్న 60 మందిని గుర్తించి వారిని శస్త్రచికిత్సలు నిమిత్తం మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి రెఫెర్ చేసినట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలకు వెళ్లే ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 140 మంది జనరల్ సమస్యలు ఉన్నవారిని గుర్తించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు నివేదిత, జనరల్ వైద్య నిపుణులు కె.ఎస్.కుమార్, స్త్రీల వైద్య నిపుణులు లేఖ్య, మానసిక వైద్య నిపుణులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పుల్లంపేట: మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లి గ్రామ సచివాలయంలో ఎనిమిది రోజులపాటు జరిగే శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై, టంగుటూరు చారిటబుల్ ఫౌండేషన్, అనంతయ్యగారిపల్లి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కంటి చికిత్స సేవ ఉత్తర అమెరికా తెలుగు సమితి, డాక్టర్ టంగుటూరి సంజీవరెడ్డి ఉచితంగా చేస్తారని తెలిపారు. చికిత్సకు వచ్చిన వారికి ఆపరేషన్ ఐఓఎల్ లైన్స్, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇస్తారన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తొలి రోజు జరిగిన ఈ వైద్య శిబిరంలో దాదాపు 150 మంది రోగులు కంటి పరీక్షలు నిర్వహిం చుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ పందెం సుకుమార్ రెడ్డి, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు